# నేషనల్ ఫెడరేషన్ ఆఫ్ టెలికాం ఎంప్లాయీస్ - బి.ఎస్.ఎన్.ఎల్.

(రిజిష్టర్ నెం. 4906)

**తెలంగాణ సర్కిల్ బ్రాంచ్ - హైదరాబాద్**

**డోర్ నెం. 3-4-1013/9, టెలికం హౌస్, హైదరాబాద్ - 500027.**

సర్క్యులర్ నెం.4/2017

తేది. 07-04-2017

**డియర్ కామ్రేడ్స్,**

I. బి.ఎస్.ఎన్.ఎల్.లో 3వ వేతన సంఘము యొక్క ప్రాముఖ్యత, తేది. 28-02-2017 వ డి.ఒ.టి., బి.ఎస్.ఎన్.ఎల్. మేనేజ్‌మెంట్‌నకు ఒక ఉత్తరం వ్రాసిందని తెలిసింది. దాని సారాంశము గత మూడు సంవత్సరాల నుండి నష్టాలలోనున్న పి.ఎస్.యు.లకు వేతన సవరణ చేయాలనటము సరియైనదా అని అడిగింది. దానికి జవాబుగా బి.ఎస్.ఎన్.ఎల్. మేనేజ్‌మెంట్ 14-03-2017 న డి.ఒ.టి.కి తన వాదనను వినిపించినది అని తెలిసింది. దానిలోని ముఖ్యాంశాలు.

1. పి.ఎస్.యు.లలో కార్మికులు సంతృప్తిగా పని చేయాలంటే వారి జీత భత్యాలు పెంచటము సరియైనది అని తెలిపినారు.

2. భారత దేశంలోని పి.ఎస్.యు.లలో 12.91 లక్షల ఉద్యోగులు (ఎగ్జిక్యూటీవ్స్, నాన్ ఎగ్జిక్యూటీవ్స్) లు ఉన్నారు. బి.ఎస్.ఎన్.ఎల్.లో 2 లక్షల ఉద్యోగులు పని చేస్తున్నారు. అంటే 16% అన్న మాట.

3. తేది. 01-10-2000 న బి.ఎస్.ఎన్.ఎల్. ఆవిర్భవించినది. గత 16 సంııలలో ఎన్నో ఒడుదుడుకులను ఎదుర్కొని నిలబడింది. మరియు వినియోగదారులకు సేవలు అందిస్తున్నది.

4. పి.బి.టి. అంటే (ప్రాఫిట్ బిఫోర్ టాక్స్) ఏ ప్రభుత్వ కంపెనీలోనైనా వేతన సరవణ జరుగాలంటే గత మూడు సంవత్సరాలలో లాభ నష్టాల గూర్చి లోతుగా ఆలోచించాలి. మన బి.ఎస్.ఎన్.ఎల్. గత మూడు సంవత్సరాలలో " టర్న్ అరౌండ్" పరిస్థితిలో యున్నది. అంటే నష్టాలు 8234 కోట్ల నుండి 3880 కోట్లకు వచ్చినదని ఆపరేషనల్ ప్రాఫిట్ 672 కోట్ల (2014-15) నుండి రూ. 3856 (2015-16) కోట్లకు చేరింది. మొత్తం రెవెన్యూ 28645 (2014-15) కోట్ల నుండి 32,918 (2015-16) కోట్లకు చేరినదని తెలియజేశారు.

5. మార్కెట్‌లో బి.ఎస్.ఎన్.ఎల్. స్థానము 2015-16) 6 నుండి 4కు వచ్చింది. ప్రైవేట్ టెలికం కంపెనీలతో ఎంత పోటీ యున్న బి.ఎస్.ఎన్.ఎల్. ల్యాండ్, బ్రాడ్ బ్యాండ్, మొబైల్ సెక్టార్‌లలో తన ఉనికిని నిలబెట్టుకుందని తెలిపినారు.

6. దేశంలో తుఫాన్‌లు వచ్చిన, కొండ చరియలు విరిగిపడినప్పుడు కూడా బి.ఎస్.ఎన్.ఎల్. నెట్‌వర్క్ ఒక్కటే పనిచేసిందని తెలుపుట జరిగింది.

7. బి.ఎస్.ఎన్.ఎల్. సంస్థ పెన్షన్ కంట్రిబ్యూషన్ యాక్చువల్ పే పై కాకుండా మాగ్జిమమ్ పై చేస్తున్నారు. దాని వల్ల కంపెనీకి సంవత్సరానికి 400 కోట్లకు పైగా ఖర్చు చేస్తున్నామని తెలియజేశారు.

8. బి.యస్.ఎన్.ఎల్. భారత దేశములో 10,000 కి.మీ. ఒ.ఎఫ్.సి. కేబుల్ వేసింది ప్రమాదగకరమైన ప్రదేశాలలో 650 బి.టి.ఎస్.లను ఏర్పాటు చేశారు. ఇంకా 1836 బి.టి.ఎస్.లు ఏర్పాటు చేయాలనే ప్రతిపాదనయున్నది. ఎన్.ఇ. రీజన్‌లో 3218 కి.మీల కేబుల్ వేసామని, అగర్తాలలో 10 జి.బి.ఎస్. బ్యాండ్ విడ్త్ ఇంటర్‌నెట్‌ను 40 జి.బి.పి.ఎస్. లకు పెంచామని తెలియజేస్తూ 70 వేల గ్రామ పంచాయతీలకు ఒ.ఎఫ్.సి. కేబుల్‌వేసి ఇంటర్నెట్ ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించగా దీనిలో భాగంగా 26 వేల గ్రామ పంచాయతీలకు సౌకర్యం కల్పించామని తెలిపినారు. ఈ విధంగా అన్ని కోణాలలో బి.ఎస్.ఎన్.ఎల్.లోని ఉద్యోగులు నిర్విరామంగా కృషి చేస్తూ కంపెనీని లాభాల బాటలోకి తేవడానికి తమ వంతు కృషి చేస్తున్నారు. మరియు తేది. 01-10-2000 తర్వాత 30 వేలకు పైగా కొత్త సిబ్బంది చేరినారు. వారికి కూడా పెన్షన్ ఇవ్వాలని ఆలోచనలో ఉన్నట్లు తెలిపినారు. ఎన్ని అడ్డంకులు వచ్చినా బి.ఎస్.ఎన్.ఎల్.కు తేది. 01-10-2000 న ప్రభుత్వం చేసిన వాగ్దానము ప్రకారము ఒక రూపాయి కూడా ఆర్థికంగా సహాయాన్ని అందివ్వలేదు. అయినా బి.ఎస్.ఎన్.ఎల్. తన కాళ్ళపై నిలబడి ప్రైవేటు కంపెనీలకు దీటుగా పనిచేస్తుందని తెలిపినారు. ఇది అందరి ఉద్యోగుల కృషి ఫలితమని చెప్పారు. కావున

15% ఫిట్మెంట్‌తో ఉద్యోగులకు 3వ పి.ఆర్.సి.ని ఇవ్వాలని తెలియజేయుట జరిగింది. పై విషయాలన్ని పరిశీలించి బి.ఎస్.ఎన్.ఎల్. ఉద్యోగులకు 3వ పి.ఆర్.సి. ఇచ్చుటకు డి.ఒ.టి. స్పందించి డి.పి.ఇ. ద్వారా గైడ్ లైన్స్ విడుదల చేయించాలి. దీనిని సాధించుటకు తేది. 16-3-2017న దేశవ్యాప్తంగా ఎన్.ఎఫ్.టి.ఇ. లంచ్ అవర్ డెమాన్స్ట్రేషన్ నిర్వహించినది. మన మందరము అంటే ఎగ్జిక్యూటీవ్ నాన్ ఎగ్జిక్యూటీస్ అనే తేడా లేకుండా 3వ పి.ఆర్.సి.ని గూర్చి కలిసి పోరాటాలు చేసి సాధించుకోవలసిన అవసరం ఎంతైనా వున్నది. ఎగ్జిక్యూటీలకు వేసిన 3వ వేతన సవరణ కమిటీ 15 % ఫిట్మెంట్‌తో 3వ పి.ఆర్.సి.ని ఇవ్వాలని డి.ఒ.టి.కి నివేదిక ఇచ్చింది. నివేదిక రాగానే డిపార్టుమెంట్‌తో చర్చలు జరిపిన తర్వాత 3వ పి.ఆర్.సి. వస్తుంది.

9. లాంగ్ స్పాన్ పే స్కేలు లేని కారణంగా 24 వేలకు పైగా ఉద్యోగులు స్టాగినేషన్‌లో ఉండిపోయారు. వారికి న్యాయం 3వ పి.ఆర్.సి. ద్వారానే జరగగలదని తెలియజేసినారు.

ఏది ఏమైనా కొందరు పనిగట్టుకొని బి.ఎస్.ఎన్.ఎల్. ఉండదని ప్రచారం చేస్తున్నారు. బి.ఎస్.ఎన్.ఎల్.కు కొన్ని ఇబ్బందులు ఉన్నవన్నది వాస్తవమే. భయపడాల్సిన అవసరం లేదు.

II. సర్కిల్ కార్యవర్గ సమావేశములు తేది. 05-03-2017న నల్గొండ పట్టణములో కా॥ టి. నరేందర్ గారి అధ్యక్షతన జరిగినవి. సర్కిల్ కార్యదర్శి నివేదిక తర్వాత ట్రాన్స్‌ఫర్ పాలసీ మరియు జిల్లాలలోని సమస్యలపై చర్చ జరిగింది. అదిలాబాద్‌కు గత కొంత కాలం నుండి రెగ్యులర్ జి.ఎం. గారు లేరు. దాని వల్ల సభ్యుల సమస్యలు పరిష్కరింపబడుట లేదని, నిజామాబాద్ జి.ఎం. గారు సమస్యలు పరిష్కరించుటకు బదులు కమిటీల పేరుతో తాత్సారం చేస్తున్నారని నిజామాబాద్‌లో జి.ఎం. ఆఫీసు ఊరు బయట ఉండటం వలన సిబ్బంది సమస్యల పరిష్కారములో మరియు వినియోగదారులకు కూడా ఇబ్బందిగా వున్నది. కావున జి.ఎం. ఆఫీసును ఖాళీగా వున్న టెలిఫోన్ భవన్‌కు మార్చాలని తెలియజేశారు. ఎఫ్.టి.టి.హెచ్. కనెక్షనులు మన సిబ్బందితో ఇప్పించకుండా ఔట్ సోర్సింగ్ విధానము ద్వారా వరంగల్ పి.జి.ఎం.గారు ఒక కొత్త పద్ధతిని మొదలు పెట్టారు. అది సరికాదని తెలియజేశారు. జిల్లాలలో పెన్షన్ కేసులు నెలల తరబడి పెండింగులో వుంటున్నాయని మరి కొన్ని జిల్లాలలో డిప్యూటేషన్ల పేరుతో అధికారులు పక్షపాతం చూపుతున్నారని తెలియజేశారు. జిల్లా కార్యదర్శులు ట్రాన్స్‌ఫర్ పాలసీపై తమ అభిప్రాయాలు తెలియజేశారు. కా॥ వాసు, జిల్లా కార్యదర్శి నల్గొండ మరియు వారి కార్యవర్గం చక్కటి వాతావరణంలో ఎవ్వరికీ ఇబ్బందులు కలుగకుండా మొదటి రాష్ట్ర కార్యవర్గ సమావేశం జరిపించుటకు సహకరించినారు. వారికి కృతజ్ఞతలు.

III. వరంగల్ జిల్లా కార్యవర్గ సమావేశము కా॥ సమ్మయ్య గారి అధ్యక్షతన తేది. 14-3-2017న జరిగినది. కా॥ రామారావు జిల్లా కార్యదర్శి మాట్లాడుతూ ట్రాన్స్‌ఫర్ల విషయంలో అధికారులు పారదర్శకంగా వ్యవహరించుట లేదని, ఎఫ్.టి.టి.హెచ్. కనెక్షన్లు ఔట్ సోర్సింగ్ ద్వారా ఇవ్వడం ద్వారా పని చేస్తున్న సిబ్బందికి పని లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. సర్కిల్ కార్యదర్శి, మరియు కా॥ కె. బుచ్చిరెడ్డి, సర్కిల్ ఉపాధ్యక్షులు హాజరై ప్రసంగించారు. చివరిగా సభ్యుల ప్రశ్నలకు సమాధానం ఇవ్వడం జరిగింది.

IV. తేది. 17-3-2017న ట్రాన్స్‌ఫర్ పాలసీ గురించి యాజమాన్యము రెండు గుర్తింపు కలిగిన యూనియన్లతో చర్చలు జరిపారు. వాటిలో ముఖ్యంగా జిల్లాలలో ట్రాన్స్‌ఫర్ అయిన వారిని రెండు సంవత్సరములకే వెనుకకు తీసుకురావాలని, మహిళా ఉద్యోగినులను 40 కి.మీ. లోపే ట్రాన్స్‌ఫర్ చేయాలని మరియు ట్రాన్స్‌ఫర్ల ప్రక్రియను 31-05-2017లోగా ముగించాలనే దానిపై ఏకాభిప్రాయం ఏర్పడింది.

V. రూల్ 9లో ఆంధ్రా నుండి వెనక్కు వచ్చిన వారి బదిలీలు ముందుగా పూర్తి చేస్తామని యాజమాన్యం హామీ ఇచ్చింది. మిగతా రూల్ 8ల విషయంలో ఏప్రిల్ నెలలో నిర్ణయిస్తామని యాజమాన్యం తెలియజేసింది.

VI. తేది. 03-04-2017న ఎస్.టి.ఆర్. సర్కిల్ ఆవిర్భవించినది. ఎస్.టి.ఆర్.లో పనిచేస్తున్న ఉద్యోగులకు నూతన సర్కిల్ ఏర్పాటు చేయుట జరిగినది. దీనిలో తెలంగాణ, ఆంధ్రా, కర్నాటక, తమిళనాడు, కేరళ మరియు చెన్నై రాష్ట్రాలు ఉంటాయి. దీని హెడ్ క్వార్టర్ చెన్నై. పై తెలియజేసిన సర్కిల్‌ల కార్యదర్శులు మరియు జనరల్ సెక్రటరీ గారు కూడా హాజరై ప్రసంగించారు. నూతన ఎస్.టి.ఆర్. సర్కిల్‌కు కా॥ యు. నర్సింహ్మా మూర్తి జె.ఇ. అధ్యక్షులుగా, కా॥ ఆర్. అంబజగన్ కార్యదర్శిగా, కా॥ సి.పి. సురేందర్ బాబు కోశాధికారిగా ఏకగ్రీవంగా ఎన్నిక కాబడినారు. ఈ కార్యవర్గంలో తెలంగాణ నుండి ముగ్గురికి స్థానం లభించినది. వారు కా॥ బి.ఎఫ్. శ్రీనివాస్,టి.టి. మన్యం కొండ, కా॥ ఎస్.కె. కాశిం

పీరా, టి.టి. సూర్యాపేట, కా॥ ఎస్.ఎన్. అహ్మద్, ఎ.టి.టి. ఒ.ఎఫ్.సి. హైదరాబాద్ నూతనంగా ఎన్నికైన కార్యవర్గానికి తెలంగాణ రాష్ట్ర ఎన్.ఎఫ్.టి.ఇ. బి.ఎస్.ఎన్.ఎల్. తరపున శుభాభివందనములు. ఈ సమావేశములను జరపడానికి తమిళనాడు కార్యదర్శి, మరియు అధ్యక్షుడు చాలా కృషి చేసినారు వారికి ధన్యవాదములు.

VII. ఐ.డి.ఎ. తగ్గుదల: ఇండెక్స్ ప్రకారము ఐ.డి.ఎ. 117.1562గా నమోదైన ది. అంటే .1562ను .1గా తీసుకుంటే తగ్గుదల 2.4% గా వస్తుంది. కానీ .1562ను .2గా తీసుకుంటే తగ్గుదల 2.3%గా వస్తుంది. 2.4% తగ్గుదలను డి.పి.ఇ. నిర్ణయించింది. గమనించాలి. ఈ తగ్గుదల 01-04-2017 నుండి వర్తిస్తుంది. (119.5-2.4% = 117.1%)

VIII. ఈ మధ్య కాలంలో చాలా ముఖ్యమైన ఆర్డర్లు కార్పోరేట్ ఆఫీసు నుండి వచ్చినవి. వాటిలో ముఖ్యంగా

ఎ) బి.ఎస్.ఎన్.లోని మహిళా ఉద్యోగినులకు చైల్డ్ అడాప్షన్ లీవ్(దత్తతని) 180 రోజులుగా నిర్ణయించినారు. ఈ లీవు దత్తత తీసుకున్నప్పుడు శిశువు వయస్సు ఒక సంవత్సరంలోపు ఉన్నవారికే వర్తిస్తుంది. ఈ ఆర్డర్ తేది. 20-03-2017 నుండి అమలులోనికి వస్తుంది. నెం. 1-13/2016- పి.ఎ.టి. (బి.ఎస్.ఎన్.ఎల్.) తేది. 20-3-2017.

బి) బి.ఎస్.ఎన్.ఎల్. ఉద్యోగులకు ఎక్సెస్ గా / తప్పుగా పేమెంట్స్ జరిగినచో వాటిని రికవరీ చేయవద్దని డి.ఒ.టి. తేది. 09-09-2016న ఆర్డర్లు ఇచ్చినది. అటువంటి సమస్యలు వుంటే డి.ఒ.టి.కి పంపించాలని తెలియజేసింది. కానీ, తేది. 23-3-2017నాటి ఆర్డరు ప్రకారము అటువంటి కేసులలో సర్కిల్ అధికారి మరియు సర్కిల్ ఐ.ఎఫ్.ఐ.లు ముందుగా పరిశీలించి, అవి న్యాయమైనవా? ఎంత ఖర్చు అవసరం ఉంటుందని తెలుసుకొని, రద్దు చేయాలా వద్దా అని నిర్ధారణ చేసి కార్పోరేట్ ఆఫీసుకు పంపించాలి. అంటే కథ మొదటికి వచ్చింది. నెం. 1-60/2016-పి.ఎ.టి.(బి.ఎస్.ఎన్.ఎల్) తేది. 23-3-2017.

సి) 7వ పే కమీషన్ సిఫార్సుల ప్రకారము డెత్/రిటైర్మెంట్ గ్రాట్యుటీపై వున్న సీలింగ్‌ను 20 లక్షలకు పెంచారు. ఇది బి.ఎస్.ఎన్.ఎల్. ఉద్యోగులకు కూడా వర్తిస్తుందని కార్పోరేట్ ఆఫీసు ఆర్డర్ ఇచ్చినది. ఈ ఆర్డర్లు 1-1-2016 నుండి వర్తిస్తాయి. నెం. 48-11/2017-పి.ఇ.ఎన్.(బి) తేది. 21-3-2017.

డి). టెలికం టెక్నీషియన్ (టి.ఎం) పరీక్ష తేది. 09-7-2017న జరుగును. అప్లికేషన్లు తేది. 01-06-2017 నుండి తేది. 24-06-2017లోగా సమర్పించాలి. జిల్లాల వారిగా ఉన్న ఖాళీలు అధిలాబాద్ -35, కరీంనగర్ -27, ఖమ్మం -29, మహబూబ్‌నగర్ -68, మెదక్ - 22, నల్గొండ - 70, నిజామాబాద్-58, వరంగల్ -10, హైదరాబాద్ -0 ఖాళీలుగా ఉన్న జిల్లాలలోనే ఈ పరీక్ష నిర్వహించబడును.నెం. 7-3/2016-రిక్రూట్, తేది. 5-4-2017. పరీక్షకు ఫీజు పే చేయాలని ఆర్డర్‌లో ఉన్నది. అది సరికాదని కేంద్ర యూనియన్ జి.ఎం. రిక్రూట్‌మెంట్ మరియు డైరెక్టర్ హెచ్.ఆర్.లకు ఉత్తరం వ్రాసి ఫీజ్ లేకుండా పరీక్ష జరపాలని తెలియజేశారు.

9. జిల్లా కార్యదర్శులకు విజ్ఞప్తి. కరీంనగర్, అదిలాబాద్, మెదక్, హైదరాబాద్, నిజామాబాద్ జిల్లాల నుండి మాత్రమే బ్రాంచి కార్యదర్శుల చిరునామాలు అందినవి. మిగతా జిల్లాల వారు వెంటనే పంపించగలరు. సర్కిల్ కార్యవర్గ సభ్యుల చిరునామాలు కూడా ఇంతవరకు పంపించలేదు.

కావున వెంటనే చర్య తీసుకోగలరు. సర్కిల్ వెబ్‌సైట్‌ను కా॥ఎన్. వెంకటేశ్వర్, ఎ.సి.ఎస్. గారు నిర్వహిస్తున్నారు. నేను తేది. 07-04-2017 నుండి కాచీగూడలోని యూనియన్ ఆఫీసులో వుంటున్నాను. ఇన్ని రోజులు హైదరాబాద్ యూనియన్ ఆఫీసులో వున్నాను. జిల్లా యూనియన్‌కు కృతజ్ఞతలు. ముఖ్యంగా కా॥ రాంబాబు గారు మరియు వారి కుటుంబీకులు నాపై చూపిన ఆధరణ మరువరానిది వారికి కూడా ధన్యవాదములు తెలియజేస్తున్నాను.

(ఎ. రాజమౌళి)

సర్కిల్ కార్యదర్శి

ఎన్.ఎఫ్.టి.ఇ. బి.ఎస్.ఎన్.ఎల్.తెలంగాణ

**ఎన్.ఎఫ్.టి.ఇ. - జిందాబాద్**

**కార్మికుల ఐక్యత - వర్ధిల్లాలి**

**బి.ఎస్.ఎన్.ఎల్. - లాంగ్ లీవ్**